క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : చౌటుప్పల్, చిన్నకొండూర్, జిబ్లక్‌పల్లి పీడర్లతోపాటు లింగోజిగూడెం, తాళ్లసింగారం, అంకిరెడ్డిగూడెం గ్రామాల పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని 132/33 కెవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని హీరో షోరూం ఏరియా నుంచి పాత బస్టాండ్ వరకు గురువారం ఉదయం 12గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం):ఆత్మకూరు(ఎం) పీఏసీఎస్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు రైతు సేవా సహకార సంఘం సమావేశం

మోత్కూరు : మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం కార్యవర్గ సమావేశాన్ని స్థానిక కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు అవగాహన సదస్సు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణసంస్థలో గురువారం ఉదయం 11 గంటలకు సేవ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించన్నుట్లు సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండేషన్ సీఈఓ మూల కృష్ణ హాజరవుతారన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



చెక్కు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం పల్లెల లక్ష్మయ్య జ్ఞాపకార్థం ఆయన పల్లెల వెంకటేశ్వర్లు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డికి రూ.25వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండ నర్సిరెడ్డి, పులిపాటి రమేష్, ఎడ్ల శ్రీను, బయ్యని రాజు, చేతరాశి అంజయ్య, కొయ్యకారి నరేందర్, అక్కెనపల్లి రాంబాబు, సోమన రేందర్, రాంబోజి రామ్మూర్తి, బిరుదు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్‌గా నర్సింహ నాయక్



నియామక పత్రం అందుకుంటున్న నర్సింహ నాయక్

బొమ్మలరామారం(తుర్కపల్లి) : సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్‌గా తుర్కపల్లి మండలం మోతీరాం తండాకు చెందిన నర్సింహ నాయక్ నియామకమయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్యా సంజీవ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు.

నష్టపరిహారం చెల్లించాలి

భువనగిరి రూరల్ : బస్వాపురం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామ బాధితులకు పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజు కాలభైరవ అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందక బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో వల్లందాస్ గండయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురంలో గడ్డం నాగరాజు తండ్రి గడ్డం మురళి మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు ఎండీ షానూర్ రూ. 5వేల ఆర్థిసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గోపరాజు వెంకన్న, గుర్రాల నాగరాజు, కంది చంద్రకళ, నోముల రవీందర్‌రెడ్డి, గట్టికొప్పుల శ్రీనువాస్, షేక్ అజీజ్, శ్రీనువాస్ పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన చిన్నారి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరాంనగర్‌కు చెందిన గౌటి శిరీష అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో తన ఎనిమిదేళ్ళ చిన్న కుమార్తె అక్షర శ్రీ తలకొరివి పెట్టింది. తల్లి మృతదేహం ముందు తండ్రితో కలిసి అక్షర శ్రీ నడుస్తుంటే చుట్టు పక్కల ప్రజలంతా కన్నీరు పెట్టుకున్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ

- మురుగు నీటిని గ్రామ శివారుకు దాటించడంలో విఫలం
- ఇళ్ల మధ్యలో పారుతున్న మురుగు
- స్వైరవిహారం చేస్తున్న పందులు, దోమలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నల్లపోచమ్మ దేవాలయం వద్ద నిలిచిన మురుగునీరు



టెలిఫోన్ ఎక్ఛేంజ్ కార్యాలయం వద్ద మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్త

రాజాపేట : మండల కేంద్రంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. మండల కేంద్రంలో అంతర్గత మురుగు కాల్వలు నిర్మించినప్పటికీ కాల్వల ద్వారా వచ్చే మురుగు నీటిని గ్రామ శివారుకు దాటించడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. దీంతో మురుగు కాల్వల నీరు ఇళ్ల మధ్యకు వచ్చి చేరుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ సమీపంలోని బురుజు వెనుక పెద్దగా మురికి నీటి గుంత ఏర్పడి పిచ్చిమొక్కలతో నిండి పోయింది. బోయ కాలనీలో, వివేకానంద సెంటర్ సమీపంలోని నల్లపోచమ్మ దేవాలయం వద్ద మురుగునీరు నిలిచిపోయింది. టెలిఫోన్ ఎక్ఛైంజ్ కార్యాలయం వద్ద మురుగునీటి కాలువ సరిగా లేకపోవడంతో మురుగు నీరు ముందుకు సాగడం లేదు. మురుగు కాల్వల్లో పిచ్చి మొక్కలు పెరిగాయి. మురికి కా లువలను శుభ్రం చేయకపోవడంతో కాలువలు చెత్తాచెదారంతో పేరుకుపోయాయి. మురుగునీరంతా ఎక్కడ పడితే అక్కడ నుంచి ప్రవహిస్తోంది. దీంతో దోమల బెడద ఎక్కువైందని, పందుల స్వైరవిహారంతో చేస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వల నుంచి వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంటుబ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండల కేంద్రంలో మురికి నీటి నిలువలతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో మురికి కాలువలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి ద్వారా వచ్చే మురికి నీటిని ఇళ్ల మధ్యనే వదిలేశారు. దీంతో దుర్వాసన రావడంతోపాటు దోముల వృద్ధి చెందుతున్నాయి. అధికారులు మురికినీటిని గ్రామం చివరి వరకు తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి.

– అంకతి సుదర్శన్, రాజాపేట

సమస్యను పరిష్కరిస్తాం



మండల కేంద్రంలో పంచాయతీ నిధులతో అంతర్గత మురికి కాల్వల నిర్మాణం పూర్తయ్యింది. కానీ వాటి ద్వారా వచ్చే మురికి నీరు గ్రామం చివరివరకు వెళ్లేందుకు పైపులైన్ కోసం ప్రత్యేక నిధులు కావాలి. ఇందు కోసం ఎమ్మెల్యే, నాయకుల దృష్టికి తీసుకెళ్లి నిధులు సమకూరేలా చర్యలు తీసుకుంటాం. సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం.

–రేకులపల్లి భాస్కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలానికి చెందిన 26మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారంటీ స్కీమ్‌లలో భాగంగా ఆరోగ్యశ్రీ రూ. 10లక్షలకు పెంచామన్నారు. ఎవరైనా అనారోగ్యంతోగానీ, యాక్సిడెంట్ అయి ఆస్పత్రిలో చేరితే చికిత్స చేయించుకోవడానికి వెంటనే సీఎం రిలీఫ్‌ఫండ్, ఎల్‌ఓసీని అందజేస్తున్నామన్నారు. పోచంపల్లి మండలం రామలింగంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడికి కృత్రిమ చేయి అమర్చించుటకు కృషి చేశామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు బొక్క అమృత, శంకరమ్మకిష్టయ్య, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజిత రాజు, తడక వెంకటేశం, పాక మల్లేశ్, భారత లవకుమార్, కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, తోట శ్రీనివాస్, సతీష్‌చారి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించలేదని చెక్కుల పంపిణీకి హాజరుకాని జెడ్పీ చైర్మన్

మండలంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మంగళవారం ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చారు. ఎమ్మెల్యే కంటే అరగంట ముందుగా రావడంతో అయితే ఎంపీపీ చాంబర్‌లో వేయిట్ చేశారు. కొద్దిసేపటికి ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి జెడ్పీ చైర్మన్ వద్దకు వెళ్లి కలిశారు. కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమం గురించి తనకు సమాచారం లేదని చెక్కుల పంపిణీకి రాలేనని జెడ్పీ చైర్మన్ సమాధానం చెప్పారు. అయితే అక్కడే ఉన్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి కల్పించుకుని మర్చిపోయాం సార్..సారీ సర్ అని చెప్పి చెక్కల పంపిణీకి రావాలని కోరినా జెడ్పీ చై ర్మన్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వెళ్లలేదు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



బొమ్మలరామారం : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, పోలీసులు

భువనగిరి క్రైమ్ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రూరల్ సీఐ ప్రభాకర్ రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని యునిటీ ఫార్మసీ కళాశాల, రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. రాయగిరి బస్టాప్ వద్ద రోడ్డుపై మానవహారం నిర్వహించి మాదక ద్రవ్యాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్, యునిటీ కాలేజ్ చైర్మన్ ఏ.ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్, సరిత తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు వినియోగిస్తే భవిష్యత్ నాశనం

బొమ్మలరామారం : మాదక ద్రవ్యాలు వినియోగిస్తే భవిష్యత్ నాశనమవుతుందని ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు చీకటిమామిడి గ్రామంలో బుధవారం డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. చీకటిమామిడిలోని జెడ్పీ హై స్కూల్ విద్యార్థులతో ధర్మసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జోజి గువ్వల, ప్రధానోపాధ్యాయుడు ఉపేంద్ర, కానిస్టేబుల్ నాగార్జున ధర్మసేవ మండల ప్రతినిధ జూపల్లి సాయి కుమార్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిక్రైమ్ : అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, పోలీసులు

అసదుద్దీన్ ఒవైసీ దిష్టిబొమ్మ దహనం



అసదుద్దీన్ ఒవైసీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ యువ మోర్చా నాయకులు

భువనగిరి : పార్లమెంటులో జై పాలస్తీనా అని నినాదాలు చేసిన అసదుద్దీన్ ఒవైసీ దిష్టిబొమ్మను బుధవారం బీజేపీ యువమోర్చా పట్టణశాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ ఎదుట దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బట్టు క్రాంతి మాట్లాడుతూ పార్లమెంటులో జై పాలస్తీనా నినాదం ఇవ్వడం భారత రాజ్యాంగాన్ని అవమానించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ కార్యదర్శులు కోలిచెలిమి మల్లికార్జున్,రత్నపురం ప్రవీణకుమార్,శ్రీధర్, శ్రీధర్, ఉపాధ్యక్షులు రావుల సంతోష్, మహేందర్, రాఘవేందర్, మహమూద్, లక్ష్మీనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రోత్ మేళా



రాఘపురంలో చిన్నారుల బరువును కొలుస్తున్న అంగన్‌డీ టీచర్, వైద్య సిబ్బంది

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, కొండమడుగు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం గ్రోత్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బరువు, ఎత్తును కొలిచారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి పోషక విలువలతో గల సమతుల ఆహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు షాహేదాబేగం, శోభారాణి, రహీమున్నీసా, అమల, అనుష, పంచాయతీ కార్యదర్శి అలివేలు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కట్టా కృష్ణగౌడ్‌కు నివాళి

బొమ్మలరామారం : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కట్టా కృష్ణాగౌడ్ వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీటీసీ ఈదమ్మ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారయణ, పోలగౌని వెంకటేష్ గౌడ్,కట్టా శ్రీకాంత్ గౌడ్, సిల్వేరు రాజమల్లారెడ్డి,మ్యరి కృష్ణారెడ్డి, రామకృష్ణ, సత్యనారయణ, మేడబోయిన గణేష్,పూడూరి నవీన్, పాచ్యా, జూపల్లి భరత్, బైసు రాజేష్, బొందయ్య, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీపై చర్య తీసుకోవాలి ఫిర్యాదు

భువనగిరిటౌన్ : పట్టణంలోని 14వ వార్డు హస్నాబాద్‌లో ఉన్న ఫార్మా కంపెనీపై చర్య తీసుకోవాలని కోరుతూ ఆ వార్డు కౌన్సిలర్ గుండెగల్ల అంజమ్మ ఎల్లయ్య బుధవారం కలెక్టర్ హనుమంతు కె. జెండగేకు ఫిర్యాదు చేశారు. ఫార్మా కంపెనీ గృహ నివాస మధ్యలో ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఆలయ వార్షికోత్సవం

రామన్నపేట: పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, హోమాన్ని అర్చకుడు మఠం శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బైరబోయిన లక్ష్మణ్, బాబు, మల్లేశం, విశ్వరూపచారి, వెంకటేశం, పాండురంగాచారి, ప్రవీణ్, శేఖర్, లింగం, శేఖర్, గోపాల్ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడదను అరికట్టాలి

ఆత్మకూరు(ఎం): మండలంలోని లింగరాజుపల్లిలో కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ గొర్రె పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు దుర్గం యాదమల్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తూ గొర్రెలను, మేకలపై దాడులు చేస్తున్నాయన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

మోటకొండూర్: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు జూకంటి మధు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూమండ్ల అశోక్, బుగ్గ మహేష్, తండ పాండురంగయ్యగౌడ్, రామకృష్ణ, యాదగిరి, భూమండ్ల శ్రీనివాస్, సిద్దులు, ఇస్తారి, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



యాదగిరిగుట్ట : విద్యార్థులతో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు



మోటకొండూరు : పాఠశాల ఉపాధ్యాయులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మోటకొండూర్: ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని పలువురు ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలను బంద్ చేశారు. కార్యక్రమంలో భూమండ్ల సతీష్, భూమండ్ల నాగరాజు, ప్రతీప్, రేగు ఉపేందర్, మల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఏబీవీపీ నాయకులు పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాళ్లకు వినతి పత్రం అందజేసి తరగతులను బహిష్కరించారు. కార్యక్రమంలో పి. విజయ్‌భాస్కర్‌రెడ్డి, జి.సురేష్, ఎన్.నరేష్, ఎం.మధు, సి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద, ర్యాకల సిద్దార్థ, ప్రణయ్‌కుమార్, ఉదయ్‌కుమార్, ప్రణయ్, పరుశరాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మందుల సామేల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందులు సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్వర్యంలో పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందజేయాలన్నారు. రాష్ట్ర పభుత్వం రైతులు తీసుకున్న పంట రుణాలను రూ.2 లక్షలు రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, డైరెక్టర్లు బైరెడ్డి అశోక్ రెడ్డి, పోలగుల నర్సిరెడ్డి, భిక్షం, బాలెంల ఎల్లమ్మ, వేముల భిక్షం, అంబటి జోస్నినమ్మ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

రామన్నపేట : గ్రామ పంచాయతీల్లో పనిచేసే కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం పంచాయతీ కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతన చట్టాన్ని పంచాయతీ కార్మికులకు అమలు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాములు, మల్లయ్య, క్రిష్టయ్య, లక్ష్మమ్మ, జానకమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులు ప్రారంభం



డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు నిర్మల

యాదగిరిగుట్ట: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు నిర్మల డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇంటరాక్టివ్ ఫాట్ ప్యానల్ స్మార్ట్‌బోర్డు ద్వారా డిజిటల్ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు సులువుగా తరగతులు అర్థమయ్యే విధంగా నేర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు



ఆలయ హుండీ లెక్కిస్తున్న అధికారులు, సిబ్బంది

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ ఆలయంలో బుధవారం ఆలయ హుండీ లెక్కించారు. 2 నెలల 26 రోజులకు రూ.13,12,776ల ఆదాయం వచ్చిందని దేవస్థాన కార్య నిర్వాహణాధికారి మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ మహేందర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్లు, డైరెక్టర్ల ఎన్నిక

రాజాపేట : రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికను బుధవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా సందిల భాస్కర్ గౌడ్, నూతన డైరెక్టర్లుగా కుమ్మరి నాగరాజు, పద్మ ఎన్నికయ్యారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): మండలంలోని రాఘవపురం గ్రామంలో బుధవారం సురభి పాల సంఘం ఎన్నికను నిర్వహించారు. చైర్మన్‌గా మామిడాల సోమయ్య, డైరెక్టర్‌లుగా మామిడాల భాను, గంగరబోయిన నాగరాజు, మల్ల యాదగిరిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నాగరాజు, బాలయ్య, సంతోష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవల్లి పాల సంఘం చైర్మన్ గా ఎలకరాజుల కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కంచి మల్లేశ్వర్ బుధవారం తెలిపారు. నూతన డైరెక్టర్లుగా కంచి లక్ష్మయ్య, సిలువేరు గణేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సరిత, రేగు రాములు, తోటకూర చంద్రయ్య, నల్లమస రాము, రమేష్, వెంకటేష్, దంతూరి శేఖర్, పాండు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని శ్రీరామ పాల ఉత్పతిదారుల సహకార సంఘం నూనత కమిటీని మాజీ చైర్మన్ గడ్డం లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బైరెడ్డి రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లుగా సోమిరెడ్డి నర్సిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సోమిరెడ్డి పురోషోత్తం రెడ్డి, సుతారపు పున్నం, అబ్బయ్య, దేవగిరి, నర్సయ్య, రామనర్సయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఎం.తుర్కపెల్లిలో పాల సంఘం ఎన్నికను నిర్వహించారు. చైర్మన్‌గా బుర్ర రాములు, డైరెక్టర్‌గా జడిగ ఐలయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ రెడ్డి, పలుసం సతీష్, షట్టయ్య, సత్యనారాయణ, గుండు ఇంద్రసేనా రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, నరేందర్, పలుసం పాండు, మల్లెశం, సత్యనారాయణ, మత్స్యగిరి, గోపాల్ , రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన గుంటోజు మధుచారి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ఆయన ఆర్థికసాయం అందించారు. అనంతరం రామన్నపేటకు చెందిన అనారోగ్యంతో మృతి చెందిన మోటే చంద్రయ్య మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు జినుకుల ప్రభాకర్, గంగుల వెంకట్‌రాజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పున్న రమేష్, ఐటిపాముల పెద్దులు, నిమ్మల మధు, పున్న నర్సింహ, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందిన గుంటోజు మధు కుటుంబ సభ్యులకు చౌటుప్పల్ విశ్వకర్మమనుమయ సంఘం ఆధ్వర్యంలో రూ.24వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పంతంగి మధనాచారి, కోశాధికారి పోలోజు సత్యనారాయణ, నగేష్,లక్ష్మీనారాయణ, నర్సింహచారి, వెంకటరమణ, యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని బొడ్రాయికి పూజలు



లక్కారంలో బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

చౌటుప్పల్ : వర్షాలు కురవాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో బుధవారం బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బిందెలతో నీటిని తీసుకువచ్చి బొడ్రాయివద్ద శివలింగానికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల , మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు పాశం కృష్ణ, ఊదరి వెంకటేశం, గుండెబోయిన అయిలయ్య, రాచకొండ శంకరాచారి, గోపనబోయిన యాదయ్య, దొమ్మాటి మదుసూధన్‌రెడ్డి, కాసర్ల నర్సిరెడ్డి, దేశట్ల యాదయ్య, పాశం శ్రీనివాస్ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పుస్తక విక్రయాలు ఆపాలి

వలిగొండ : ప్రైవేటు పాఠశాలల్లో పుస్తక విక్రయాలు ఆపాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పవిత్రాత్మ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో పుస్తకాలను విక్రయిస్తున్నారని విద్యా శాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని పుస్తకాలు ఇష్టానుసారంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సల్ల మనీల్, లింగస్వామి, సరిత, మహేందర్, భాస్కర్, విజయ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.